
www.prajasakti.com
ప్రజాశక్తి
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం 13 మార్చి 2024





పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ : జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు స్వీప్ ప్రోగ్రామ్ - 2024 కార్యక్రమంలో భాగంగా రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ ఎన్నికల అవగాహన పోస్టర్లను నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో మంగళవారం ఆవిష్కరించారు. "ఓటు వేయడం మన హక్కు, యువత మేల్కొనండి, చైతన్య వంతమైన ప్రజాస్వామ్యం కోసం" వంటి ఓటరు అవగాహన పోస్టర్లను ప్రదర్శించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు ఓటును వినియోగించుకునేలా అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్తృతం చేయాలని రిటర్నింగ్ అధికారి సూచించారు. అదనపు కమిషనర్ శర్మద, ఏ.ఈ. ఆర్.ఓ వెంకటేశ్వర్లు, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, ఎన్నికల విభాగం చక్రపాణి పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం

సిపిఎం రాజీలేని పోరాటాలు

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజా సమస్యలకు పరిష్కారం చూపించాలని ప్రభుత్వంతో రాజీలేని పోరాటాలు చేసే ప్రజలపక్షాన నిలిచే సత్తాగల పార్టీ సిపిఎం అని ఆ పార్టీ సీనియర్ నాయకులు చండ్ర రాజగోపాల్ పేర్కొన్నారు. మంగళవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో " ప్రజా సమస్యలపై సిపిఎం నాయకుల వార్డుల పర్యటన " కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నగర నియోజకవర్గం పరిధిలోని 52వ డివిజన్ ప్రాంతాలైన రంగనాయకులపేట, రైల్ వీధి, ఇసుక డొంక తదితర ప్రాంతాల్లో పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపికి వంత పాడుతున్న వైసిపి, తెలుగుదేశం, జనసేనలను ఓడించాలన్నారు. సిపిఎం అభ్యర్థిని ఆదరించాలని పిలుపు నిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ రంగనాయకులపేట ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పార్టీ అనేక రకాలుగా కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. గతంలో ఈ వార్డులో ప్రజలు ఆదరించి సిపిఎం పార్టీ కార్పొరేటర్ గా గెలిపించుకున్నారని గుర్తు చేశారు. కార్పొరేటర్ గా పనిచేసిన సమయంలో ఈ ప్రాంతంలో పలు అభివృద్ధి పనులు చేశామన్నారు. 40 సంవత్సరాల తర్వాత నగరంలో సిపిఎం పార్టీ అసెంబ్లీ స్థానానికి పోటీ చేసేందుకు ముందుకు రావడం ఎంతో శుభపరిణామమన్నారు. ఇప్పటికే వామపక్ష పార్టీలు కాంగ్రెస్ ప్రజా సంఘాలు సిపిఎం పార్టీ అభ్యర్థికి మద్దతు తెలియజేస్తున్నాయన్నారు. నగరంలో ప్రధాన సమస్యలైన దోమల సమస్య డ్రైనేజీ సమస్య సైడ్ కాలువల సమస్యల వంటి అనేక సమస్యలు పరిష్కరించడంలో సిపిఎం పార్టీని గణనీయమైన పాత్ర పోషించిందన్నారు. అతి త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నగర నియోజకవర్గం ప్రజలు సిపిఎం పార్టీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు ,ఎం. మోహన్ రావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్ బి సిపిఎం నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు, నరసింహ, ఐద్వా నగర కార్యదర్శి పద్మ , శాఖ కార్యదర్శి హమాన్ ,చాన్ భాష, ఆజాజ్ జిల్లా కార్యదర్శి రషీద్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు


కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

పోలీసుల కవాతు


ప్రజాశక్తి-నెల్లూరు : అతి త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో నగరంలో ప్రశాంత వాతావరణం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం స్థానిక పోలీసులకు సహాయపడేందుకు భద్రతా దళాలు వచ్చినట్లు నగర డిఎస్పి డి.శ్రీనివాసులరెడ్డి తెలిపారు. బిఎస్ఎఫ్ సిబ్బంది దాదాపుగా వంద మంది ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాకు చేరుకున్నారన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు జిల్లాలోనే ఈ సిబ్బంది ఉంటారన్నారు. ఈ బిఎస్ఎఫ్ దళం సిబ్బందితో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతం నుంచి నగర వీధుల్లో కెవిఆర్ పెట్రోల్ బంకు సెంటర్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర డిఎస్పి, పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత సర్క్యులర్ అమలు చేయాలని కోరుతూ

ఎస్‌డబ్ల్యుఎఫ్ రిలే దీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు : ఆర్‌టిసిలో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించి ఉద్యోగ భద్రత సర్క్యులర్ నెంబరు 1/2019 ని రాష్ట్ర ప్రభుత్వం విధిగా అమలు చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజనల్ కమిటీ డిమాండ్ చేసింది. ఆర్‌టిసి డిపోల వద్ద రెండు రోజుల పాటు జరగనున్న రిలే దీక్షలను మంగళవారం ప్రారంభించారు. మొదటి రోజు రిలే దీక్షా కార్యక్రమంలో పాల్గొన్న ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌర వాధ్యక్షులు ఎన్‌కె జిలానీబాషా, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్రహ్మణ్యం సంయుక్తంగా మాట్లాడారు. సర్క్యులర్ 1 అమలు చేయడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌టిసిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత ఉండేదన్నారు. అటువంటి దానిని ప్రక్కన పెట్టి జిఓ నెం. 70,71లు అమలు చేయడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 162 మంది ఉద్యోగులు సస్పెండ్ అయి దాదాపు రెండు నెలలుగా బాధలు పడుతున్నారన్నారు. జిల్లాలో 20 మంది సస్పెండ్‌గు గురైయ్యారన్నారు. ప్రభుత్వం ఆర్‌టిసి ఉద్యోగుల న్యాయమైన సమస్య పట్ల సానుకూలంగా స్పందించి గతంలో అమలు చేసిన సర్క్యులర్‌ను అమలు చేసి సస్పెండ్ కాబడ్డ ఉద్యోగులందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఆర్‌టిసి ఉద్యోగులు చేస్తున్న రిలే దీక్ష శిబిరానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ హాజరై ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి సిఐటియు జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కార్యదర్శి ఎ.కృష్ణయ్య మాట్లాడుతూ ఆర్‌టిసి ఉద్యోగులకు సంబంధించిన అన్ని కేసులను విచారణ చేసి పరిష్కారం చేయడం చర్యలు తీసు కోవాలన్నారు.ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.రాజశేఖర్, ఎ.వి.రామయ్య, వి. కృష్ణారావు, జిల్లా నాయకులు టి.దశరధ, ఎస్‌కె ఖాజావల్లి, ఏఐ ఆర్‌టిడబ్ల్యుఎఫ్ జిల్లా నాయకులు సురేష్, సిఐటి యు రూరల్ కార్యదర్శి కిన్నెర కు మార్ ఉన్నారు.


మాట్లాడుతున్న నాయకులు



సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు

సిఎం సహాయ నిధి ద్వారా ఉదారంగా ఆర్థిక సహాయం మంజూరు చేసి బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నట్లు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని డైకాస్ రోడ్డులో గల క్యాంపు కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు రూ. 40.70 లక్షల విలువైన సిఎం సహాయనిధి చెక్కులను జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మతో కలిసి మంత్రి అందజేశారు.

నేడు గవర్నర్ రాక

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ బుధవారం నెల్లూరు నగరానికి రానున్నారు. గన్నవరం నుంచి హెలికాప్టర్లో మధ్యాహ్నం 2.55 గంటలకు నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లోని హెలిపాడ్ కు చేరుకుంటారు. అక్కడ నుంచి మినర్వా గ్రాండ్ హోటల్‌కు చేరుకొని విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం సాయంత్రం 3.35 గంటలకు మినర్వా నుంచి బయలుదేరి మధ్యాహ్నం 3.40 గంటల నుంచి 5.10 గంటల వరకు శ్రీ వెంకటేశ్వర కస్తూరి కళాక్షేత్రంలో జరిగే పిఎం సూరజ్ ప్రారంభ కార్యక్రమంలో గవర్నర్ పాల్గొంటారు. తొలుత కళాక్షేత్రంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక స్టాళ్లను గవర్నర్ పరిశీలిస్తారు. లబ్ధిదారులకు రుణాల మంజూరు పత్రాలు, ఆయుష్మాన్ హెల్త్ కార్డులు, ఐ ఐ ఈ కిట్లు, మెగా చెక్కును గవర్నర్ అందజేస్తారు. అనంతరం పోలీస్ పరేడ్ మైదానం చేరుకుని హెలికాప్టర్లో గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు.

ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

గవర్నర్ అబ్దుల్ నజీర్ పర్యటనకు సంబంధించిన ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ హరి నారాయణన్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం నగరంలోని శ్రీ వెంకటేశ్వర కస్తూర్బా కళా క్షేత్రంలో గవర్నర్ పర్యటన ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి పరిశీలించారు. కళాక్షేత్రంలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, కార్యక్రమం నిర్వహణపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రతాపరమైన ఏర్పాట్లపై పోలీసు అధికారులకు ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, ఏ ఎస్ పి సౌజన్య, డి ఆర్ డి ఎ పిడి సాంబశివారెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి రమేష్, డిఎం అండ్ హెచ్ఓ పెంచల య్య, డి సి హెచ్ ఎస్ రమేష్ నాథ్, అడిషనల్ కమిషనర్ శర్మద ఉన్నారు.


ఏర్పాట్లపై చర్చిస్తున్న కలెక్టర్, ఎస్పీ

జాతీయ భద్రతా వారోత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు : భద్రతా ప్రమాణాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని ఆదాని కష్ణపట్నం పోర్టు సిఇఒ జిజె రావు పేర్కొన్నారు ఆదాని కష్ణపట్నం పోర్టులో మంగళవారం 53వ జాతీయ భద్రత వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్క ఉద్యోగి కార్మికులు తప్పనిసరిగా భద్రత ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని భద్రతతోనే జీవితం ఆధారపడి ఉంటుందని తెలిపారు. భద్రతపై ఎవరు అశ్రద్ధ చేయకూడదని సూచించారు 1972 నుంచి జాతీయ భద్రత దినోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పనిచేసే ప్రాంతంలో భద్రత ప్రమాణాలు పాటించకుండా పనిచేయడం వలన ఉద్యోగులు కార్మికులతో పాటు సమస్త కు మంచిది కాదని మీ భద్రతకు మీరే బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా భద్రతా అంశాలపై పలు రకాల పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి సర్టిఫికెట్స్ ను ప్రోత్సకాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి ఓ ఓ రాజన్ బాబు ,అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, కార్పొరేట్ అఫైర్స్ హెడ్ జి వేణుగోపాల్, సేఫ్టీ హెడ్ రామకష్ణ, వివిధ విభాగాల హెచ్ ఓ డి లు ఉద్యోగులు ,కార్మికులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : జ్ఞానేంద్రియాలలో కన్ను తర్వాత అంతటి ప్రాధాన్యత చెవిదేనని ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ వైద్యు లు డాక్టర్ జి. రాధాకష్ణమూర్తి పేర్కొన్నారు. మంగళవా రం మండలం చెన్నపల్లిపాలెం హై స్కూల్ విద్యా ర్థులకు ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఆధ్వర్యంలో ఉచిత చెవి పరీక్షలు నిర్వహించింది. ప్రధా నోపాధ్యా యులు రావినూతల సాయి ప్రసాద్ అధ్యక్షతన, ఉపా ధ్యాయులు ఫణి కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ కా ర్యక్రమంలో ఎస్ఈఐఎల్ ప్రతినిధులు డాక్టర్ రాధాకష్ణ మూర్తి, గోపీచంద్, మహేష్ పాల్గొన్నారు. డాక్టర్ రాధాకష్ణ మాట్లాడారు. జ్ఞానేం ద్రియాల్లో కన్ను తర్వాత ప్రధాన స్థానం చెవిదేనని తెలి పారు. చెవులు సరిగా వినిపించకపోతే ఎన్నో సమస్య లు ఎదుర్కోవలసి వస్తుందని రాధాకష్ణమూర్తి తెలిపా రు. చెవి సమస్యల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆ రు నుంచి తొమ్మిది తరగతులు చదువుతున్న 247 మం ది విద్యార్థులను ఆడియో మెట్రిక్ డివైస్ ద్వారా పరీక్షించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్ ప్రసాద్, పీడీ నాగరాజు, విద్యార్థులు ఉన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండల కేంద్రంలోని వెలుగు సిబ్బంది నిర్వహించిన వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి హాజరయ్యారు. వలేటివారిపాలెం మండలంలో నాలుగో విడత చేయూత కింద 2, 241 లబ్ధిదారులకు 4.20 కోట్లు వైఎస్ఆర్ చేయూత కింద మహిళల ఖాతాలలో జమ చేశారు. ఎంఎల్ఎ మానుగుంట రాష్ట్రంలో ఒక పండగ వాతావరణం కనిపిస్తుం దన్నారు. అక్క చెల్లెమ్మల మొహంలో వెలుగు ఓ చిరునవ్వు కనిపిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్క చెల్లెమ్మలు కళలు కన్నా స్వరాజ్యం తెచ్చినా మన సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అక్క చెల్లెమ్మలు తరుపున అభినందనలు తెలుపుతున్నట్లు తెలిపారు. జెడ్‌పిటిసి ఇంటూరి భారతి, ఎంపిపి కొనుగోటి మౌనిక మాట్లాడారు. మండల అధ్యక్షులు వైసిపి సీనియర్ నాయకులు ఇంటూరి హరిబాబు పరిటాల స్వామి అనుముల వెంకటేశ్వర్లు చుండి ఎంపిటిసి చౌడబోయిన యానాది వరికుటి సంజీవరెడ్డి అనుములు వెంకటస్వామి పరిటాల సింగయ్య అమ్మపాలెం సర్పంచి ఓబులకుండ చుండి సర్పంచ్ ఏర్పన్ సతీష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

ప్రజాశక్తి - లింగసముద్రం : మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలలో డెబ్బె శాతం పథకాలు మహిళలకే అందుతున్నాయని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నాలుగో విడత వైఎస్ఆర్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ మాట్లాడుతూ గ్రామల్లో మహిళలు వారికి ప్రభుత్వం ఇస్తున్న నగదుతో వారి కుటుంబ అభివృద్ధికి దోహదపడుతున్నాయన్నారు. మండలంలో 1907 మందికి గాను 357.56కోట్ల నగదును నేరుగా మహిళల ఖాతాలలోకి జమ చేస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి పెన్నా కృష్ణయ్య,ఎంపిడిఓ యు.శేషుబాబు,ఎపిఎం సింహాద్రి,వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి,కోఆప్షన్ సభ్యులు షేక్ షఫి,జెసిఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి,సర్పంచ్‌ల ఉన్నారు.


లింగసముద్రంలో..

'మానుగుంట' అభిమానుల సమావేశం

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

మండల కేంద్రమైన వలేటివారి పాలెం లో మంగళవారం మానుగుంట అభిమానులు, వైసిపి నాయకులు ఆత్మీయ సమావేశం జరిగింది. అభిమానులు మహీధర్ రెడ్డి నిర్ణయం కోసం వేచి చూద్దాం అని నిర్ణయించుకున్నారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి ఇంటూరి భారతి, ఎంపిపి పొనుగోటి మౌనిక, మహేష్ వైఎస్ఎంపిపి స్వర్ణ నరసింహం, చౌదబోయిన యానాది, చింతలపూడి రవీంద్ర, వడ్ల మూడి నరసయ్య. సర్పంచ్స్ – యాళ్ల సుబ్బరాజ్యం, డేగ వెంకటేశ్వర్లు, ఇరపని సతీష్, చెన్నాబోయిన ఓబులుకొండా, పి వెంకటేశ్వర్లు, అనుమోలు అమరేశ్వరి పాల్గొన్నారు.



నీటిపారుదల శాఖలో అక్రమాలు : సోమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు : సర్వేపల్లి నియోజకవర్గంలోనే రెగ్యులర్ ఫండ్స్, ఓ అండ్ ఎం, ఎఫ్.డీ.ఆర్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.300 కోట్లను పనులు చేయకుండానే మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి బినామీలైన శ్రీధర్, నిరంజన్ రెడ్డి పేరుతో బిల్లుల డ్రా చేసి నిధులు స్వాహా చేశారని మాజీ మంత్రి సోమిరెడ్డి ఆరోపించారు. మంగళవారం నగరంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మీడియాకు అక్రమాల జరిగిన తీరును వివరించారు. ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో ఇరిగేషన్ శాఖ అక్రమాలకు అడ్డాగా మారిందన్నారు. ఒకే పనిని వివిధ హెడ్ల కింద వేర్వేరుగా చూపి నిధులు కాజేశారన్నారు. తమ ప్రభుత్వ హయాంలో జరిగిపోయిన పనులకు కూడా ఈ ప్రభుత్వంలో మళ్లీ చేసినట్లు చూపి భారీ స్కామ్ కు పాల్పడ్డారని ఆరోపణ చేశారు. ఎఫ్.డీ.ఆర్ 11/2021లో రూ.10 లక్షల లోపు పనులను రూ.100 కోట్లకు అగ్రిమెంట్ చేశారన్నారు.అదే విధంగా సీఎఫ్ఎంఎస్, జీఎస్టీ పోర్టల్ లో 1/2022 నుంచి 12/2023 వరకు ఎవరి పేరుతో ఎంత పేమెంట్ జరిగిందో స్పష్టంగా ఉందన్నారు. పనులు చేయకుండానే సెంట్రల్ డివిజన్ పరిధిలో డ్రా చేసిన నిధుల వివరాలు నెల వారీగా ఆన్ లైన్ లో ఉన్నాయని తెలిపారు. ఉదాహరణకు ఈదగాలి హెడ్ రెగ్యులేటర్ కు ఓ అండ్ ఎం 12/2019లో రూ.9 లక్షలు మంజూరు కాగా అదే పనికి 2021లో ఎఫ్.డీ. ఆర్ నిధులు రూ.9.50 లక్షలు డ్రా చేశారన్నారు. వాస్తవానికి ఈ పనులు టిడిపి ప్రభుత్వ హయాంలో నీరు–చెట్టు కింద రూ.9 లక్షలతో పూర్తి చేశామన్నారు. హెడ్ రెగ్యులేటర్ షట్టర్స్ రీప్లేస్ మెంట్, కాంక్రీట్ పనులను ఒకసారి చేస్తే పది నుంచి 20 ఏళ్ల పాటు మళ్లీ చేసే అవసరం ఉండదని, కానీ పనులు చేయకుండానే రెండు, మూడు సార్లు నిధులు డ్రా చేశారన్నారు. ముత్తుకూరు గేటు వర్క్ షాపు వద్ద నీరు –చెట్టు నిధులు రూ.9.50 లక్షలతో 2017లో షట్టర్స్ ఏర్పాటు చేశారని,అదే పని పేరుతో 2021లో రూ.9.50 లక్షలు డ్రా చేశారన్నారు. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలో ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులు రూ.70 కోట్లు వరకు డ్రా అయినట్లు తెలుస్తుం దన్నారు. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

కొనసాగుతున్న టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : ఇంటింటి ప్రచారంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు కొనసాగిస్తున్నారు. పట్టణంలోని అన్ని వార్డులను ఇప్పటికే రెండుసార్లు చుట్టేసిన ఆయన, భవిష్యత్తుకు గ్యారెంటీ, శంఖారావం కార్యక్రమాల పేరుతో మూడోసారి ప్రచారం చేస్తున్నారు. మంగళ వారం జరిగిన ప్రచారం ఆయన ఆయన వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు నాయకులు పసుపులేటి రమణయ్య, పసుపులేటి నరేష్, భోగిశెట్టి మోహన్రావు, పసుపులేటి సునీల్, నీలి శెట్టి శివరామకష్ణ, నిదిగంటి చిన్న, భోగిశెట్టి మహేష్, పసుపులేటి పవన్, పసుపులేటి శీను, పసుపులేటి సుబ్బారావు, భోగిశెట్టి కొండయ్య భోగిశెట్టి వెంకట రమణయ్య , ఖమ్మం శెట్టి వెంకటేశ్వర్లు, పసుపులేటి అనిల్ నీలిశెట్టి శివ సాయి, పాశం సాయికుమార్, పసుపులేటి శ్రీహరి పసుపులేటి సుధీర్, పసుపులేటి అంజి, నాయుడు మహేష్ ఉన్నారు.

ఇంటూరి సౌజన్య ప్రచారం

రానున్న ఎన్నికల్లో ఇంటూరి నాగేశ్వరరావును ఆదరించాలని, ఆయన సతీమణి ఇంటూరి సౌజన్య ప్రజల అభ్యర్థించారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలోని 12వ వార్డు పోతురాజుమిట్ట, ఎర్రగుంటపాలెం, ఇస్లాంపేట ప్రాంతాల్లో ఆమె మంగళవారం సాయంత్రం మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరు నుంచి పోటీ చేయబోయే నాగేశ్వరరావుకి మద్దతు పలకాలని కోరుతూ స్థానిక సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డులో మహిళలు తమ బాధలను సౌజన్యతో చెప్పుకున్నారు.వార్డు అధ్యక్షుడు మంగపాటి శ్రీనివాసరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ వార్డు మహిళలు పట్టణ కమిటీ మహిళా నాయకులు, కోటపూరి శ్రీనివాసులు, చెమిడిగుంట రాజశేఖర్, తన్నీరు రాజశేఖర్, సయ్యద్ బాబు, సయ్యద్ వలి బాషా, నక్క భాస్కర్, కోరుకుంట్ల విష్ణువర్ధన్, మేడికొండ రంగారావు, మస్తాన్, షేక్ సలాం, షేక్ మునీర్, షేక్ నాయబ్, షేక్ సలీం, మోసంగి ప్రసాద్ ఉన్నారు.



అధికారుల గైర్హాజరుపై ఆగ్రహం

ప్రజాశక్తి-లింగసముద్రం : మూడు నెలల కు ఒకసారి జరిగే సర్వసభ్య సమా వేశానికి మండల స్థాయి అధికారులు గైర్హాజరు కావడంపై సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాఖలకు సంభందించిన సమస్యలను ఎవరిని అడగాలని ప్రశ్నించారు. లింగ ముద్రంలోని స్థానిక ఎంపిడిఒ కార్యాల యంలో మంగళవారం మధ్యాహ్నం మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా శాఖాల వారిగా సమీక్షలు నిర్వహించారు. గ్రామాల్లో పనులు చేసి బిల్లులు రాక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పనులు పూర్తి చేసి సంవత్సరాలు గడుస్తున్న బిల్లులు రాలేదన్నారు .జల్‌జీవన్ మిషన్ ద్వారా గ్రామంలోని అన్ని గృహాలకు కుళాయిలు వేయడం లేదని విశ్వనాధపురం గ్రామ సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ సాగర్‌ను అడిగారు. మాలకొండ్రాయునిపాలెం సయి వాలయం పరిధిలో ఉన్న మా పంచాయితీ ఉంది.అక్కడ ఇటివల జరిగిన ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవాలను సర్పంచిని పిలవలేదని కనీసం ప్రొటోకాల్ అయిన పాటించాలని ఎంపిడిఒ దృష్ఠికి తెచ్చారు. అంగిరేకులపాడులో మొక్కలు వేయించి బిల్లులు చెల్లించలేదని, కనీసం రికార్డులు కూడా లేవని వాటి పరిశీలించాలని గ్రామ సర్పంచ్ ఎపిఓని కోరారు.అంగన్‌వాడీ సెంటర్లకు నాడు–నేడు క్రింద నిధులు మంజూరు చేసిన సిమెంట్ ఇవ్వకుండా అధికారులు రాలయాపన చేస్తున్నారని ఎఎంసి వైస్ చైర్మన్ మేకనబోయిన శ్రీనివాసులు సూపర్‌వైజర్‌ను ప్రశ్నించారు. ఎంపిపి పెన్నా కృష్ణయ్య మాట్లాడుతూ రానున్న వేసవిలో గ్రామాల్లో ఎలాంటి నీటి ఎద్దటి లేకుండా అధికారులు స్థానికి ప్రజాప్రతి నిధులతో కలిసి చర్యలు తీసుకోవాలన్నారు. జెడ్‌పిటిసి డాక్టర్ చెన్ను నళినిపద్మ, ఎంపిడిఒ యు.శేషుబాబు, వైస్ ఎంపిపి యడవల్లి లత,సర్పంచులు దామా సీతారామయ్య, వంటేల శ్రీనివాసులు, డబ్బుగొట్లు మల్లిఖార్జున ,ఎంపిటిసి సభ్యులు దగ్గు వెంకటేశ్వర్లు ఉన్నారు.


సమావేశంలో అధికారిని ప్రశ్నిస్తున్న సర్పంచ్ నాగేశ్వరరావు

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి - లింగసముద్రం : విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 65 సర్వీస్‌లకు గాను 3.80లక్షల అపరాధ రుసుము విధించినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. విద్యుత్ శాఖ ఈఈలు వీరయ్య,కట్టా వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో మంగళవారం మండలంలోని పెదపవని, చినపవని, మొగిలిచర్ల, విఆర్.కోట, అన్నెబోయినపల్లి, అంగిరేకులపాడు, ఆర్.ఆర్.పాలెం,నారసింహపురం,మరికొన్ని గ్రామాల్లో 80మంది విద్యుత్ సిబ్బంది,36 బృం దాలుగా విడిపోయి3100 సర్వీస్‌లను తనిఖీ చేయడం జరిగింది.ఈ దాడుల్లో 65 మంది విద్యుత్ చౌర్యానికి పాల్పడినట్లు విద్యుత్ శాఖ సిబ్బంది గుర్తించారు.అక్రమ విద్యుత్ వాడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఈఈ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. కందుకూరు రూరల్ డిఈఈ ఆర్. విజయ్, లింగసముద్రం ఎఈ షేక్.ఫిరోజ్ ఉన్నారు.

ఎస్‌సి, ఎస్‌టిల ఐక్యవేదిక సభ

ప్రజాశక్తి - లింగసముద్రం : సామాజిక న్యాయ పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం లింగసముద్రంలోని విజయలక్ష్మి సినిమా హాల్లో జడ నరేష్ అధ్యక్షతన ఎస్సీ,ఎస్టీల ఐక్యవేదిక సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా భారత ముక్తి మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎస్సీఎస్టీ,బీసీ,ముస్లిం మైనార్టీలపై జరుగుతున్న రాజకీయ,ఆర్థిక, సామాజిక కుట్రలను ఐక్యమత్యంతో ఎదుర్కోవాలని పిలుపు నిచ్చారు.ఎస్సీ,ఎస్టీ,బీసీలు ఏకమైతే అందరం కలిసికట్టుగా రాజ్యాధికారం సాధించే దిశగా ప్రయత్నించండని లింగసముద్రం మాజీ ఎంపీపీ పూరిమిట్ల బాలకోటయ్య పిలుపునిచ్చారు. 16 గ్రామ పంచాయితీల నుండి ఎస్సీ,ఎస్టీలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న గడ్డం వెంకట్రావు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ఉలవపాడు : ఉలవపాడు మండలం చాగొల్లు– వీరేపల్లి మధ్య జాతీయ రహదారి వద్ద సోమవారం మోటార్ సైకిల్ లిస్టును ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మతి చెందాడు. బాపట్ల జిల్లా బల్లికురవ మండలంకె రాజుపాలెం గ్రామానికి చెందిన నువ్వుల సాయి తేజ (23) బెంగళూరు నగరంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ నాడు. తన స్వగ్రామం బల్లి కురవ వచ్చి సోమవారం బైక్‌పై బెంగుళూరు వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో చాగొల్లు గ్రామం పై ఓవర్ బ్రిడ్జి దాటి హిందుస్థాన్ పెట్రోల్ బంక్ సమీపాన ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ మోటార్ సైకిల్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.ఎస్ఐ బాజీరెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరు గృహ నిర్మాణ శాఖ కార్యాలయాన్ని విజిలెన్స్ అధికారులు మంగళవారం తనిఖీలు చేశారు. రికార్డులు పరిశీలించిన అనంతరం సిమెంటు ,స్టీలు ఇతర సామాగ్రి ఉంచిన గూడెంలో తనిఖీలు నిర్వహించారు. గహాలు నిర్మించుకునే లబ్ధిదారులకు సకాలంలో మెటీరియల్ అందించాలని గృహ నిర్మాణ శాఖ కందుకూరు డిఇ శ్రీనివాసులు, కావలి డిఇ ఎస్కే కాజావుద్దీన్‌ను అధికారులను ఆదేశించారు. బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. మండల హౌసింగ్ అధికారులు దేవ కుమారి, కృష్ణ పాల్గొన్నారు.

వైసిపి అసమ్మతివాదుల సమావేశం

ప్రజాశక్తి-కందుకూరు : గుడ్లూరు మండలంలో వైసిపి అసమ్మతి వాదుల మంగళవారం గుడ్లూరుకు చెందిన పారా జనార్ధన్ నాయకత్వంలో ఈ సమావేశం మామిడి తోటలో నిర్వహించారు. ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి అభిమానుల పేరిట ఈ సమావేశం జరిగింది. మానుగుట మహీధర్ రెడ్డి కి ఈసారి ఎన్నికల్లో పోటీ చేయడానికి పార్టీ టికెట్ దక్కకపోవడంతో అసంతృప్తి చెందిన నేతలు సమావేశంలో పాల్గొన్నారు. వీరిలో ఇప్పటికే కొంత మంది ఇదివరకే టిడిపిలో చేరాలని నిర్ణయించుకునారని తెలిసింది.కందుకూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా కనిగిరి శాసన సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవను పార్టీ నియమించిన సంగతి తెలిసిందే. ప్రధాన బలమైన రెడ్డి సామాజిక వర్గీయులు బుర్ర మధుసూదన్ యాదవ్ నాయకత్వంతో ఇప్పటికే సర్దుబాటు చేసుకోవడానికి ప్రయత్నిస్తురనే ప్రచారం సాగుతుంది. సామాజిక వర్గీయులు టిడిపిలోకి వెళ్లాలని చూస్తున్నారు.

లోకేష్‌ని కలిసిన ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : ఈ నెల 17న చిలకలూరిపేటలో టిడిపి – బిజెపి – జనసేన ఆధ్వర్యంలో ఉమ్మడిగా భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నారు. ఈ సభకు సంబంధించి కందుకూరు నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావును ఫుడ్ , వాటర్ కమిటీలో సభ్యుడిగా నియమించారు.ఈ నేపథ్యంలో బహిరంగసభ నిర్వహణ, ఏర్పాట్లపై ఉండవల్లిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతత్వంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంటూరి నాగేశ్వరరావు సమావేశానికి హాజరయ్యారు. తొలుత నారా లోకేష్‌కి పూలబొకేతో నాగేశ్వరరావు స్వాగతం పలికారు.



మట్టిని తీసుకెళ్లేందుకు అనుమతివ్వరూ..

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలోని మట్టిని తోలుకొనుటకు అనుమతి ఇవ్వాలని ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు కలిసి సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లడుతూ జగన న్న కాలనీలు, గృహాలు నిర్మిచుకుంటున్న వారు తమ అవసరాల కోసం అనంతసాగరం పంచాయతీ పరిధిలోని మట్టిని ఇళ్ల ముందు తోలించు కుంటున్నారు.ఇటీవల అధికారులు మట్టిని తోలుకోనివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు . ఫైనాన్స్‌లో ట్రాక్టర్లు తీసుకొని గృహనిర్మాణాలకు మట్టిని తోలుతూ తమ కుటుంబాలను పోషించుకుంటూ, ట్రాక్టర్ ఫైనాన్స్ లు చెల్లించుకుంటున్నారు.మండల అధికారులు పెన్నా నది ఇసుక రీచ్ లో జరిగే మాఫియాను అడ్డుకోవాలన్నారు. మట్టిని తోలుకొనే ట్రాక్టర్లపై వారి ప్రతాపం చూపడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే తహశీల్దార్ స్పందించి ఇళ్లకు మట్టిని తోలుకొనే అనుమతి ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో ట్రాక్టర్ డ్రైవర్‌లు, యజమానులతో కలిసి ఆందోళన నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో షమీమ్, మస్తాన్, వెంకటేశ్వర్లు, రసూల్, ఫయాజ్, ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్‌లు పాల్గొన్నారు.



వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

చిరుధాన్యాలు వాడడం ఉపయోగకరం

ప్రజాశక్తి-కోవూరు: గర్భిణులు, బాలింతలు తీసుకునే ఆహారంలో పౌష్టికాహార పాళు ఎక్కువగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిడిఎస్ ఏసీడీపీఓ అరుణ తెలిపారు. మండలంలోని లేగుంటపాడు గ్రామ పంచాయతీలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషకాహార పక్షోత్స వాల సందర్భంగా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు బయట దొరికే జంక్ ఫుడ్స్ కాకుండా ఇంట్లో తయారు చేసే ఆహార పదార్థాలను వారికి అందించా లన్నారు. ముఖ్యంగా పౌష్టికాహారం ఆరోగ్యానికి చేసే మేలును పూర్తిగా వివరించి గర్భిణులు, బాలింతల్లో ఆవాహన కల్పించేందుకే ఈ పక్షోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంతో పాటు స్థానికంగా లభించే ఆకుకూరలు, పాలు, గుడ్లు, తదితర పోషకాహారాలపై వారు అవగాహన చేసుకోవాల న్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే వైఎస్సార్ సంపూర్ణ పోషకాహార కిట్లలో 10 రకాలు ఉన్నాయన్నారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ప్రమీలా, అంగన్వాడీ కార్యకర్తలు సుజాత, మనీషా. ఆపర్ల, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి-కోవూరు :వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసే ఆశా కార్యకర్తలు తమకు కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించాని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్, డాక్టర్ ఇర్ఫాన్లు తెలిపారు. స్థానిక ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం చేపడుతున్న నేషనల్ లెప్రసీ ఎరాడికేషన్ ప్రోగ్రామ్ సర్వేను మరింత పారదర్శకంగా నిర్వహించేలా ఆశా కార్యకర్తలు తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రజలకు సీజనల్ వ్యాధులపై ప్రత్యేక అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది. ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకు అందని 'రేషన్'..

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండల పరిధిలోని విరువూరు లో నాలుగు నెలలుగా అందని ఇంటి వద్దకే రేషన్ పథకం వృద్ధులు రోజువారి కూలీలు ఎప్పుడు వస్తాయని ఎదురుచూపులు చూస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులురూట్ నెంబర్ 5 రేషన్ సరుకులు అందించే వాహనం సకాలంలో రావడం లేదని కలసివానులు వాపోయారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఇంటింటికీ వాహనం వచ్చి సరుకులు అందించాల్సి ఉండగా నాలుగు నెలలుగా రాలేదని వాపోయారు. ప్రభుత్వం ఇంటింటికి ప్రతి ఇంటికీ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు నాయకుల నిర్లక్ష్యంతో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఓ మంచి పథకం నీరుగారి పోతుందని అంటున్నారు. సంబంధిత అధికారులు చర్యలు లేకపోవడమే అర్హులకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ పంపిణీ జరగడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని రేషన్ సరుకులు ఇంటికి వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కోవూరు: సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) ప్రోగ్రామ్ కింద వివిధ రకాల కార్యక్రమాలు చేయడమే ముఖ్య ఉద్దేశమని కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఎస్. సేదు మాధవన్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం స్వీప్‌కు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటి ద్వారా నైతిక ఓటింగ్ గురించి ఓటర్లకు అవగాహన కల్పించడం, అంగవైకల్యులు ఉన్న ఓటర్, ఆప్షన్ సౌకర్యాల గురించి తెలియజేయడం, ఓటు, వేయడం ఎలా అనే అంశాలపై ఈ స్వీప్ బృందం అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటారన్నారు. ఎన్నికల సమయంలో అవినీతి పద్ధతులను నిరోధించడానికి ఎన్నికల యంత్రాంగానికి ఏ విధంగా సమాచారం ఇవ్వాలి అనే విషయాలపై కూడా ఈ బృందం ఓటర్లకు అవగాహన కల్పిస్తారన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. శ్రీనివాసులు, తహశీల్దార్ విజయశ్రీ, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ మధుసూదన్‌రావు, రవికుమార్, స్వీప్ నోడల్ అధికారి పీవీ రత్నం, అసిస్టెంట్ స్వీప్ అధికారి రవికిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్‌తో సురక్షిత నీరు

ప్రజాశక్తి-కోవూరు: ప్రజలకు సురక్షితమైన నీరు అందించాలనే ఉద్దేశంతో జలజీవన్ మిషన్ పథకం ద్వారా 79.41 లక్షల వ్యయంతో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా మంచినీరు అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఇనమడుగు గ్రామం. పరిధిలో జలజీవన్ మిషన్ ద్వారా ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టే దానిని ప్రారంభించి ప్రజలకు సురక్షితమైన నీటిని ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలు ఇతర రాష్ట్రాల వారు ఆదర్శంగా తీసుకుంటున్నారన్నారు.కార్యక్రమంలో వైసిపి నాయకులు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, రాధా కృష్ణారెడ్డి, వసంతకుమార్‌రెడ్డి, నరేంద్రనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-జలదంకి: ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని ఉదయగిరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్ తెలిపారు. మంగళవారం స్థానిక పద్మావతి కళ్యాణమండపం లో మండల పార్టీ అధ్యక్షులు పులుగుంట మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి ఉదయగిరి నియోజక వర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని ప్రత్యేకంగా నాకు అవకాశం ఇచ్చిన చంద్రన్నకు, లోకేష్, పవన్ అన్నలకు రుణపడి ఉంటానన్నారు. ఎలాంటి అవినీతి లేకుండా ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు.కార్యక్రమంలో విశ్వనాథ్ పాండు కిషన్, వంటేరు జయచంద్రారెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, కొర్రపాటి రామారావు, మండపల్లి మాల్యాద్రి యాదవ్, కంచర్ల వినోద్ నాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కాకర్ల సురేష్

పులిమి వెంకట కృష్ణారెడ్డికి నివాళులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి , భర్త పులిమి వెంకటకృష్ణారెడ్డి అనారోగ్య కారణంతో మృతిచెందారు. మాజీ మంత్రి వెంకటగిరి శాసన సభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి మంగళవారం ఆత్మకూరు పట్టణంలో పులిమి శైలజా రెడ్డి ఇంటికి చేరుకుని కీర్తిశేషులైన పులిమి వెంకటకృష్ణారెడ్డికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి ఆత్మ శాంతి చేకూరాలని కోరుకుంటూ వారిని కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. టీడీపీ అధిష్టానం ఆదేశాల మేరకు ఆత్మకూరు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాన్నారు.కార్యక్రమంలో టీడీపి పట్టణ అధ్యక్షులు, తుమ్మల చంద్రారెడ్డి మండల కార్యదర్శి , కేత విజయభాస్కర్ రెడ్డి, పిడికేటి వెంకటేశ్వర్లు నాయుడు, సూరా భాస్కర్ రెడ్డి ,, గోరి షబ్బీర్, మీరా మొహిదీన్ రహీం పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాం



చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన ప్రతి హామీని సంపూర్ణంగా అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వైఎస్సార్ చేయూత నాల్గవ విడత పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.తొలుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన ప్రతి హామీని సంపూర్ణంగా అమలు చేశారని, గత ప్రభుత్వం మాదిరిగా ఎన్నికల సమయంలో ప్రజలు గుర్తొచ్చి ఇచ్చిన హామీలను ప్రారంభించడం లాంటిది కాదన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో నాల్గవ విడత కింద 12,179 మంది లబ్ధిదారులకు రూ.2283.56 లక్షలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మంజూరు చేశారని, మొత్తం మీద నియోజకవర్గంలో నాలుగు విడతల్లో రూ.8552.1 లక్షలు అందజేశామన్నారు.ఎక్కువ శాతం మహిళలు జగనన్నను చూసేందుకు వచ్చారన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు రా కదిలిరా అనే కార్యక్రమానికి పిలుపునిస్తే ప్రజాస్పందన కరువైందని, అదే జగనన్న సిద్ధమా అంటే ప్రజలు ముఖ్యంగా మహిళలు సిద్ధమేనంటూ సభలకు హాజరయ్యారని వివరించారు.కార్యక్రమంలో ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, బోయిళ్ల పద్మజా రెడ్డి, పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, పి. రమేష్ రెడ్డి, అనంతసాగరం ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, కె.రఘునాథరెడ్డి, శ్రీనివాసులు నాయుడు , పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చివేస్తామని చెప్పడం అన్యాయం

ప్రజాశక్తి-బిట్రగుంట
బిజెపి మాజీ కేంద్ర మంత్రి అనంతరామ్‌గౌడ్ బిజెపికి 400సీట్లు వస్తే అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చివేస్తామని అనడం అహంకారంగా మాట్లడటం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు.

మంగళవారం బోగోలు మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ బెంగుళూరు బహిరంగ సభలో మాజీ విమానాశాఖ మంత్రి అనంతరామ్ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం సక్రమంగా లేదని ప్రజలు మద్దతు ఇచ్చి 400సీట్లు ఇస్తే అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చివేస్తామని అనడం దుర్మార్గమైన చర్య అన్నారు.

ఓ పక్క నుంచి మైనార్టీలపై, దళితులపై దుష్ప్రచారం చేస్తూ బిజెపి పబ్బం గడుపుకొంటుందన్నారు. ఈవిధంగా ముస్లిములను, దళితులను రెచ్చ గొడుతున్నారన్నారు. గతంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చడానికి వెంకటాచలమయ్య కమిషనర్ బాగా పనిచేయలేదని ఇప్పుడు 400సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మార్చివేస్తామని అన్నారని, వీరిని ఎంపి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్ర మంలో జరుగుమల్లి విజయరత్నం, సాదు ప్రసాద్, జెడ్డా వాసు, ఆత్మకూరి తేజ, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న దళిత నాయకులు

వైఎస్ఆర్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
వైసిపి 14వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ తమ ఆనందాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఒక్కడిగా పార్టీ పెట్టి 14 సంవత్సరాల్లో ఇంతటి ప్రజాభిమానాన్ని పొందిన ఏకైక వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని, రాష్ట్రంలో రాజకీయాలు జగన్ ముందు, జగన్ కు తరువాత అన్న విధంగా మార్పు చోటు చేసుకుంటున్నాయని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, వైసిపి నాయకులు ఐవి రమణారెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, కొండ వెంకటేశ్వర్లు, సయ్యద్ జమీర్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కావలి: వైసిపి 13 వసంతాలు పూర్తి చేసుకుని 14 వసంతం లోకి అడుగుపెట్టిన సందర్భంగా పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైసిపికి అడుగడుగునా ఓ ప్రభంజనం. ప్రతిపక్షంలో ఉండగా ప్రజల పక్షాన నిలబడ్డామన్నారు.అధికారం చేపట్టిన నాటి నుండి ఇప్పటి వరకు ప్రజల సంక్షేమం, అభివద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఉస్తాద్ బాబా జెండా ఉత్సవం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: పేటలో వెలసి ఉన్న హజరత్ మీర్జా మహమ్మద్ హుస్సేన్ బేగ్ ఉరఫ్ ఉస్తాద్ బాబా స్వాములవారి జెండా ఉత్సవాన్ని రంజాన్ మాసపు నెలవంకను చూసి భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. జెండాను ఉస్తాద్ బాబా దర్గా వద్ద గల జెండా కట్టపై ప్రతిష్టింప జేసి ప్రత్యేక సలాములు పాడి ప్రార్థనలు చేసి భక్తులకు గంధ ప్రసాదాలను పంచిపెట్టారు ఈ కార్యక్రమాన్ని దర్గా మేనేజ్మెంట్ మహమ్మద్ రహమత్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈనెల 23వ తేదీ నాతియా ముషాయిరా "ఉర్దూ కవి సమ్మేళనం", 24 వ తేదీ గంధమహోత్సవం, 25వ తేదీ ఉరుసు, 26వ తేదీ తహలీల్ ఫతేహాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. రోజులపాటు గొప్ప ఖవ్వాలి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు.

చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి: సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నియోజకవర్గం సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పంపిణీ చేశారు. మంగళవారం దుత్తలూరు మండలం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుత్తలూరు మండలం ఏరుకొల్లు పంచాయతీ కమ్మవారి పల్లికి చెందిన రావిళ్ల సిద్ధమ్మ కి రూ.55వేలు, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నియోజకవర్గం వైసిపి అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి అందజేశారు. అనంతరం వింజమూరు మండలం అదేగ్రామానికి చెందిన గూడూరు రామ చంద్రారెడ్డికి 3లక్షల చెక్కును, గంగ మిట్ట కు చెందిన మహబూజాన్ కు 25వేల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో దుత్తలూరు మండల పార్టీ అధ్యక్షులు దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి, కమ్మవారిపాలెం పిఎసిఎస్ డైరెక్టర్ సురేంద్ర రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఫిషింగ్ హార్బర్ ప్రారంభోత్సవం వాయిదా

ప్రజాశక్తి-బిట్రగుంట
బోగోలు మండలం, జువ్వలదిన్నె గ్రామంలో నిర్మిస్తున్న ఫిషింగ్ హార్బర్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బోగోలు మండల ఎంపీడీఓ కార్యాలయం వద్ద సిఎం జగన్మోహన్ రెడ్డి వచ్చువల్గా ప్రారంభిస్తున్న ఫిషింగ్ హార్బర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఏర్పాటుచేసిన ప్రాంగణంలో రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈరోజు వైసీపీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం ఒకటే రోజు అయిందని అందరూ ఆనందంగా అనుకున్న సమయంలో కొన్ని అనివార్య కారణాల వలన ప్రారంభోత్సవ కార్యక్రమం వాయిదా పడిందని తెలిపారు. జువ్వలదిన్నె గ్రామంలో 280.80 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఫిషింగ్ హార్బర్ తో గ్రామంలో మత్స్యకారులకు ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మందికి ఉపాధి దొరుకుతుందని ,ఫిషింగ్ హార్బర్ వద్ద 1250 బోట్లను నిలిపేందుకు ప్లాట్ఫారం నిర్మించారని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ హరి నారాయణ, కావలి ఆర్‌డిఒ శీనా నాయక్, మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, మేకల శ్రీను, ఏకే సుందర్ రాజ్, మండల అధికారులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సరస్వతిదేవి పూజ

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలోని వెంగంపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చదువుల తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షలకు మంచి తెలివితేటలు ఇవ్వాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఇఒ1 బాలకష్ణారెడ్డి, ఎంఇఒ2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. అనంతరం మండల విద్యాధికారులను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.



ఆత్మకూరులో కవాతు చేస్తున్న పోలీసులు

సాయుధ బలగాల కవాతు

ప్రజాశక్తి -ఆత్మకూరు అర్బన్
ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు సమీపించడంతో ఆత్మకూరు పట్టణానికి మిలటరీ దళాలు ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు రక్షణ చర్యల్లో భాగంగా సాయుధ బలగాలు సాయుధ పలకాల కవాతు నిర్వహించారు . సిఐ వేణు, ఎస్ఐ ముత్యాలరావు , సిబ్బంది మిలిటరీ దళాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ వేణు మాట్లాడుతూ ప్రజల్లో భద్రతాభావాలు పెంపొందించడానికి కవాతు నిర్వహించినట్లు తెలిపారు.



కావలిలో కవాతు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-కావలి.
రానున్న ఎన్నికల్లో ఎలాంటి గొడవలు జరుగకుండా ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేసే చర్యల్లో భాగంగా ఎస్.పి. తిరుమలేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కావలికి 100 మంది కేంద్ర భద్రతా(బి.ఎస్.ఎఫ్.) దళాలు వచ్చి విధుల్లో చేరినట్లు కావలి డి.ఎస్.పి. వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు మంగళవారం కావలి ఒకటో, రెండో పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్ సిఐలు రాజేష్, కె.శ్రీనివాసరావు, కొండేటి శ్రీనివాస రావులు వారి సిబ్బంది, వచ్చిన కేంద్ర బలగాలను కలుపుకుని కావలి ట్రంక్ రోడ్డు, ముఖ్యమైన రహదారుల్లో ఫ్లాగ్ మార్చ్ చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి. వెంకటరమణ మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయ్యే వరకు కేంద్ర బలగాలు ఉంటాయని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చూసేందుకే అదనపు బలగాలను రప్పించడం జరిగిందని తెలిపారు. కనుక ప్రజలందరూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొన్న కారు

ప్రజాశక్తి-మర్రిపాడు: ఆగి ఉన్న ట్రాక్టర్‌ను కారు ఢీకొంది. ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. ఈసంఘటన మండలంలోని డీసిపల్లి టోల్ ప్లాజా సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు..బద్వేల్ వైపు నుంచి బుచ్చికి వెళుతున్న కారు జాతీయ రహదారికిరువైపులా నాటిన మొక్కలకు నీళ్ల పడుతున్న ట్రాక్టర్ ను ఢీకొట్టింది. కారులో ఉన్న ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే అతన్ని 108వాహనంలో ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.డ్రైవర్ నిద్ర మత్తులోకి జారుకోవడంతో ప్రమాదం జరిగింది. కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కావలి.: కావలి అసెంబ్లీ టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి కి టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఏగూరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పట్టణం లోని 19వ వార్డు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలకగా, అభి మానులు పూలవర్షం కురిపించారు.

దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ప్రవేశం పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నట్లు ప్రిన్సిపల్ శ్రీ లక్ష్మమ్మ, తెలిపారు.ఆమె మంగళ వారం పత్రికా సమావేశంలో మాట్లా డారు. విద్యా సంవత్స రంలో 6, నుంచి ఇంటర్మీడియట్ బైపీసీ, మొదటి సంవత్సరం ప్రవేశానికి,ఈనెల 12 నుంచి ఏప్రిల్ 14,వరకు ఆన్‌లైన్‌లో ఏపీకేజీబీవీ. ఏపీసిఎఫ్ ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి
టీవీ లివర్ వ్యాధితో బాధపడుతున్నా బి.రమణయ్యకు రూ.10వేలు తక్షణ ఆర్థిక సహాయం టిడిపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ అందజేశారు. మంగళవారం కొండాయపాలెం పంచాయతీ దుర్గం పల్లి గ్రామానికి చెందిన బకీర్ తిరుపతయ్య వజ్రమ్మ దంపతుల కుటుంబానికి చెందిన తిరుపతయ్య తమ్ముడు రమణయ్య టీవీ లివర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని గంగిరెడ్డిపల్లి కి వచ్చి ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ దృష్టికి తీసుకురాగా చలించి పోయిన ఆయన వెంటనే పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి, వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

ఎన్నికల సెక్టార్ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి
ఈవిఎం యంత్రాల పనితీరు పై ఎన్నికల సెక్టార్ సిబ్బందికి శిక్షణ సహాయక ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె. నెహ్రూ బాబు శిక్షణను కల్పించారు.మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల సెక్టార్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవిఎం యంత్రాల పనితీరు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు సలహాలు సిబ్బందికి అవగాహన కల్పించామన్నారు. ఓటరు తన ఓటును వినియోగించుకునే క్రమంలో ఓటు ఎవరికి వేశారనే విధానాన్ని ఈవిఎం యంత్రం ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన ఆటోక్యాడ్ వర్క్‌షాప్

ప్రజాశక్తి-కోవూరు: పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా కళాశాలలో ఏర్పాటు చేస్తున్న వర్క్ షాప్‌ను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.మహేంద్రబాబు తెలిపారు. మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు వారం రోజులుగా నిర్వహించిన ప్రొడక్ట్ డిజైన్ అండ్ డ్రాఫ్టింగ్ విత్ ఆటో క్యాడ్ అండ్ క్యాటియా వర్క్‌షాప్ మంగళవారంతో ముగిసింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి వర్క్‌షాపు నిర్వహించడం వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ వర్క్‌షాపు మెకానికల్ విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి నరేష్ బాబు, అనిల్‌కుమార్, రిసోర్స్ పర్సన్లుగా భువనకుమార్. తదితరు లున్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

సిఎం జగనన్నకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కావలి
దశాబ్దాలుగా దూదేకుల ఆత్మగౌరవాన్ని కాపాడమని గత ప్రభుత్వాలను కోరినా పట్టించుకోలేదని జగనన్న ప్రభుత్వంలోనే ఇదిసాధ్యమైందని "నూర్ బాషా దూదేకుల సంఘం" నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, కావలి నియోజకవర్గ అధ్యక్షులు షేక్ రఫీ, మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్‌బీ, జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్ బాషా, షేక్ షమీమ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. టీడిపి ప్రభుత్వం దూదేకుల ను ఓటు బ్యాంకుగానే చూసి సమస్యలను ఏమాత్రమూ పట్టించు కోలేదన్నారు. రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ బాజీ, జేఏసీ బృంద నాయకులు ప్రభుత్వానికి ఇచ్చిన వినతిని వెంటనే ప్రభుత్వం పరిశీలించి చర్యలు చేపట్టారని తెలిపారు . తీసుకునేందుకు చర్యలు చేపట్టిన జగన్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-బిట్రగుంట
బోగోలు పంచాయతీ బేతనిపేట గ్రామంలో మంగళవారం బోగోలు మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు బేతనిపేటలోని ఇంటింటికి తిరిగి టిడిపి మేనిఫెస్టో కరపత్రాన్ని అందజేసి వారు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకయ్య, సంజయ్, ఎల్ మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి
14వ వార్డు ఇన్‌ఛార్జ్ ఆలా శ్రీనాథ్ స్థానిక జనసేన –టీడీపీ నాయకులతో కలసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి–నాయకులు లింగంమాల్యాద్రి, మందా ప్రభాకర్, బోయిన శ్రీరాముల, మందా బాల కోటయ్య, ఇంటింటికి కరపత్రాలు పంచారు.

కావలి అసెంబ్లీ టీడీపీ – జనసేన ఉమ్మడి అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) చేపట్టిన ఎన్నికల ప్రచారం రెండవ రోజు మంగళవారం ముమ్మరంగా కొనసాగింది. కావలి ట్రంక్ రోడ్డుపై వాయు నందన ప్రెస్ రోడ్డు వద్ద నుండి ఆయన ప్రచారం ప్రారంభించారు. కావ్య పై వ్యాపారస్తులు అదే అభిమానం చూపారు.కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ, జనసేన రాష్ట్ర నేతలు, జిల్లా నేతలు, నియోజకవర్గ నేతలు, మండల నేతలు, వార్డు నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్, నందమూరి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపు సీజ్

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలంలోని తూర్పు బోయమడుగుల 18వ రేషన్ షాప్‌ను రెవెన్యూ, సివిల్ సప్లయర్స్ అధికారులు పౌర సరఫరాల సహాయక అధికారి దేవినేని అంకయ్య, డిటి చెంచయ్య, ఆర్ఐ సాయికిరణ్, మంగళవారం పరిశీలించారు. నిల్వ ఉండాల్సినటువంటి బియ్యం అక్కడ లేనట్లు గుర్తించారు. దాదాపు 3 వేల కేజీల బియ్యం వరకు లేకపోయినట్లు గుర్తించి షాపు పై 6ఎకింద కేసు నమోదు చేసి షాపుని సీజ్ చేసినట్లు డిటి చెంచయ్య తెలిపారు. దుకాణంలో ఉన్న సరుకులను స్వాధీనం చేసుకొని విఆర్ఒ కేశవమూర్తికి అప్పగించామన్నారు. ఇకపై లబ్ధిదారులకు నిత్యావసర సరుకులను విఆర్ఒ ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని తెలిపారు.

నియోజక అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-ఉదయగిరి: టిడిపి, జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మంగళ వారం మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం కాకర్ల సురేష్, సునీల్ కు మన్నేటి వెంకటరెడ్డి అపూర్వ స్వాగతం పలికి పుష్పం గుచ్చం అందజేసి శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ జరిగిన పరిణామాలను పక్కనపెట్టి, ఇద్దరం సేవకులం, ఉదయగిరి అభివృద్ధికి కృషి చేద్దాం, పేదల బతుకులు మారుద్దాం దీనికోసం శ్రమిద్దామని తెలిపారు.

'ఆనం' ను కలిసిన పలువురు

ప్రజాశక్తి-మర్రిపాడు:
మండలంలోని డిసి పల్లి, కోనసముద్రం, ఖాన్ సాహెబ్ పేట గ్రామాలకు చెందిన 50 కుటుం బాలకు చెందిన వారు మంగళవారం వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డిని కలిసి తమ సంఘీభావం తెలిపారు. మెట్ట ప్రాంతం అభివృద్ధి జరగాలంటే ఆనం వల్లే సాధ్యమని అందుకే తమ మద్దతు ప్రకటించా మన్నారు.రానున్న ఎన్నికలలో ఆయన విజయానికి కృషిచేస్తామని పేర్కొన్నారు పదేళ్లుగా నియోజకవర్గంలో అభివృద్ధిలేదని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆనం కావాలన్నారు. ఆయన వెంట భీమవరం మాజీ సొసైటీ అధ్యక్షులు ఎర్రమల్ల చిన్నారెడ్డి. వీరారెడ్డి నారాయణరెడ్డి,వెంగల్ రెడ్డి తదితరులున్నారు.

ఇంటింటి సర్వే చేపట్టాలి

ప్రజాశక్తి-ఉదయగిరి:
గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల సమావేశాన్ని వైద్యాధికారిణి ఎం.శివ కల్పన నిర్వహించారు. మంగళవారం స్థానిక పిహెచ్‌సి లో వైద్యాధికారి శివ కల్పన ఆరోగ్య విద్యాధికారి కె.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆశ కార్యకర్త ఇంటింటి సర్వే చేపట్టా లన్నారు. తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్, పోషకాహార విలు వలు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఆశ కార్యకర్తల యాప్ వినియోగం, బాలికల వివాహాల సంబంధిత అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రోజువారీగా చేపట్టే కార్యక్రమాలను నిర్లక్ష్యం వేడాలన్నారు. మనం చేపట్టే ప్రతి సర్వేను పకడ్బందీగా చేయాలన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-సీతారామపురం
ప్రజలకు ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి మేకపాటి కుటుంబం అంకితమైందని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం మండలంలోని చిన్ననాగంపల్లి, పబ్బులేటీ పల్లి, గుండుపల్లి, మారం రెడ్డి పల్లి పంచాయతీలలో విజయ సంకల్ప యాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, పలువురు ఎంపిటీసీలు సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

పేదలకు రేషన్ పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పేదలు, వితంతవులకు, వికలాంగులకు ప్రతి నెల ఇంటికి సరిపడ నిత్యావసర సరుకులు పంపిణీ చేసే కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజైన వైసిపి మహిళా నాయకురాలు సంధ్య రాణి హాజరై మాట్లాడారు. సంస్థ అధ్యక్షుడు సాజిద్, సెక్రెటరీ షంషిర్, ట్రెజరర్ హాఫీజ్, టౌన్ ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షమ్ షుద్దిన్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో పోలీస్ స్టేషన్ సమీపంలో సిబ సుబ్బారావు చలివేంద్రన్ని మంగళవారం ప్రారంభించారు. కాటంరాజు యువసేన ఆధ్వర్యంలో తాగునీరు అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల సీబ సుబ్బారావు అభినందించారు. వేసవి కాలం రావడంతో తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రజలకి ఉపయోగపడాలనే ఉద్దేశంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి -ఉలవపాడు

మండల కేంద్రమైన ఉలవపాడులో బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు వైఎస్ఆర్ క్రాంతి పథకం వెలుగు కార్యాలయం వైఎస్ఆర్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఏపిఎం నరేష్ తెలిపారు. ముఖ్యఅతిథిగా ఎంఎల్ఏ మహీధర్‌రెడ్డి హాజరై మహిళలకు వైఎస్ఆర్ చేయూత చెక్కులు అందజేస్తానని పేర్కొన్నారు.

'కెజిబివి'లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలోని కరేడు గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కె జి బి వి 2024 -25 విద్యా సంవత్సరానికి 6వ తరగతి నుంచి 11వ తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ కిలారి. సింధు తెలిపారు. పాఠశాలలో ఆరవ తరగతిలో 40 సీట్లు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 40 సీట్లు ,ఏడో తరగతిలో ఒక సీటు ఖాళీ ఉన్నదని ఆమె పేర్కొన్నారు. వివరాలకు 9603709478 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

"ఎన్.ఎం.సి యోజన" టూల్ బహు ప్రయోజనం..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు నగర పాలక సంస్థ ద్వారా నగర వ్యాప్తంగా సరఫరా అవుతున్న మంచినీటి నాణ్యత, నిర్వహణను క్షేత్ర స్థాయిలో ఆన్లైన్ విధానంలో పర్యవేక్షించేందుకు వీలుగా "ఎన్.ఎం.సి యోజన" అనే మానిటరింగ్ టూల్ బహు ప్రయోజనమని మేయర్ స్రవంతి తెలిపారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నూతన వాటర్ మానిటరింగ్ టూల్‌ను మంగళవారం లాంఛనంగా ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన విధానం ద్వారా సచివాలయ అమెనిటీస్ కార్యదర్శి మంచినీటి కుళాయి కనెక్షన్ల వివరాలను టాక్స్ అసెస్మెంట్‌తో అనుసంధానిస్తూ ఆన్లైన్ లో రేఖాంశం, అక్షాంశ ఆధారంగా పూర్తి వివరాలను నమోదు చేస్తారన్నారు. సచివాలయం పరిధిలోని మంచినీటి ప్రధాన వాల్వులు, వాటికి నిర్దేశించిన సమయాలను కూడా పొందుపరుస్తారన్నారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా తమ పరిధిలోని అన్ని గృహాలలో సరఫరా అవుతున్న నీటి నాణ్యత, నీటి మొత్తం వివరాలను ఆన్లైన్ లో నమోదు చేస్తారన్నారు. మంచినీటి సరఫరాలో అంతరాయం, ఇతర సమస్యల సమాచారం సంబంధిత ఇంజినీరింగ్ విభాగం అధికారులకు చేరుతుందని, 24 గంటలలో పరిష్కారం అందించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్.ఇ సంపత్ కుమార్, ఇఇ. సంజయ్ డి.ఇఇ.లు, ఎ. ఇ.లు, సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేయర్ స్రవంతి

ఇంటింటికి సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలన్న, ప్రతి పేదవాడి ఇంటింటికి సంక్షేమ ఫలాలు అందాలన్నా, యువతకు ఉద్యోగాలు రావాలన్నా టిడిపి ప్రభుత్వం అది కారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 34వ డివిజన్, వీరవరెడ్డి నారసింహ రెడ్డి వారి మిత్రబృందం మంగళవారం నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అన్నిరకాలుగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే అనుభవజ్ఞుడైన నారా చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, దొడ్డపనేని రాజా నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు మన్నే పెంచల నాయుడు, సాబీర్ ఖాన్, టీడీపీ నాయకులు చిన్నమస్తాన్, గూటూరు శ్రీధర్ నాయుడు, దేవరకొండ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న దృశ్యం

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి-నెల్లూరు : క్రీడల ద్వారా మానసికోల్లాసం కలుగుతుందని ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని పోలీసు పేరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర స్థాయి పశు వైద్యుల క్రికెట్ టోర్నమెంట్‌ను రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ ఆర్ అమరేంద్ర కుమార్, ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డిల ప్రారంభించారు. తొలుత జాయింట్ డైరెక్టర్ డాక్టరు బి.మహేశ్వరుడు మాట్లాడుతూ ఈ క్రీడలు నేటి నుంచి ఈ నెల 15 వ తేదీ వరకు జరుగుతాయని రాష్ట్రంలోని 24 జిల్లాల నుంచి 12 టీంలు ఈ పోటీలకు హాజరౌతున్నట్లు తెలిపారు. ఉదయం నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన టీంలు పాల్గొనగా, మధ్యాహ్నం విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన టీంలు క్రీడా పోటీలలో పాల్గొన్నారు. ఉపసంచాలకులు డాక్టరు వి.కోటేశ్వరరావు, డాక్టరు ఎం.నాగమణి, డాక్టర్ టి.సోమయ్య, ఏపి రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టరు జె.జయప్రకాష్, మహిళా వెటర్నరీ అధ్యక్షులు డాక్టరు కె.అరుణ జిల్లా పశు వైద్య అధికారులు సంఘం అధ్యక్షులు సి హెచ్ మురళీ కృష్ణారెడ్డి కార్యక్రమ నిర్వాహక ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు డాక్టరు ఆర్.వసంతరాయులు ఉన్నారు.

వైసిపి ఆవిర్భా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్:

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేడు 14వ వసంతంలోకి అడుగుపె డుతున్న సందర్భంగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమా నులకు, అన్ని విధాల సహాయ సహకా రాలు అందించిన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా వైస్సార్సీపీ నూతన అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వైస్సార్సీపీ కార్యాలయంలో వైస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహిం చారు. వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అత్యున్నత లక్ష్యాలతో పార్టీని స్థాపించి నేడు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధిని, ప్రజల ఆర్ధిక రాజకీయ సామాజిక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కందుకూరు : పార్టీ ఆవిర్భావం నుంచి అండగా నిలిచిన నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరికీ కందుకూరు నియోజకవర్గం సమన్వయకర్త బుర్రా మధుసూదన్ యాదవ్ శు భాకాంక్షలు తెలిపారు. వైసిపి ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా కందుకూరు పట్టణంలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద కందుకూరు నియోజకవర్గం సమన్వయకర్త బుర్రా మధుసూదన్ పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం అభివృద్ధి పార్టీ కి రెండు కళ్ళు గా మారాయ అన్నారు. పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ , రాష్ట్ర నాయకుడు గణేషం గంగిరెడ్డి, జిల్లా నాయకులు డి.సిహెచ్.వ ూలకొండయ్య, రేణమాల అయ్యన్న, వల్లూరి కోటేశ్వరరావు,కొత్తూరాఘవ రెడ్డి, సచివాలయం కన్వీనర్లు తలారి ప్రసన్న కుమారి, నగళ్ళ నారయ్య, షేక్ రహీం, మస్తాన్ వలీ, ఆర్ మహేష్, ఉచ్చులూరి రవీంద్ర,పి. పరిశుద్ధ రావు,కొచ్చెర్ల మల్లిఖార్జున,కందగడ్డ వెంకటేశ్వర్లు, హరూన్,యేసోబు,బాబ్ జాన్,డి.ఆదిలక్ష్మీ,పి వెంకటేష్, జె.కోటేశ్వరరావు,చుండి ఈశ్వర రావు, మాధవరెడ్డి, సురేష్, షాహుల్ హమీద్,నసీర్,లాజర్, గంధం సన్నీ,టి.ఆదాం ,శివకృష్ణ, రమేష్ ఉన్నారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - లింగసముద్రం : వైసిపి ఆవిర్భావ దినోత్సవాని మండల కేంద్రమైన లింగస ముద్రంలోని వైసిపి కార్యాల యంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు.పార్టీ మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తొలుత కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగరవేశారు.అనంతరం కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు షేక్ షఫి, యర్రారెడ్డిపాలెం సర్పంచ్ డబ్బుగొట్టు మల్లిఖార్జున, వైసిపి నాయకులు కిలారి సురేంద్ర,గారపాటి మహేంద్ర, బట్టరుశెట్టి రాఘవ నాయుడు,పూరిమిట్ల శ్రీను,వెన్నపూస కొండారెడ్డి,మట్లే వేణు ఉన్నారు.



లింగసముద్రంలో..



మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

తెగుళ్ల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-పొదలకూరు : వరి పంట లో వచ్చే తెగుళ్ళు, వాటి నివారణ పై అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి యు .గీతా కుమారి మాట్లాడుతూ వరి పంటలో ప్రస్తుత వాతావరణంలో దోమ ఉధతి తక్కువగా వున్నప్పుడు బుప్రొఫెజైన్ ఎకరానికి 320 మి. లీ. లేక ట్రైమెథాక్సీమ్ 94 మి. లీ ఉధతి ఎక్కువగా ఉంటే తెయోమితోక్సమ్ ఎకరానికి 40 గ్రాములు పిచికారీతో అరికట్టవచ్చును. వరిలో నల్లనొక్కు ఆశిస్తే ప్రాపి కోనోజోల్ ఎకరానికి 200 మి. లీ లేక హెక్స కోనాజోల్ 400 మి. లీ వినియోగంతో అరికట్టవచ్చును.వరి పంట తరువాత పెసర మినుములు సాగు చేసేవారికి 50శాతం రాయితీ పై విత్తనాలు రైతుభరోసా కేంద్రాలా ద్వారా పొందగలరని పేర్కొన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ : నెల్లూరు రూరల్ మండలం, పెనుబర్తి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు చిరమన శ్రీనివాసులురెడ్డి రూరల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. కొన్ని సంవత్సరాలుగా తెలుగు జిల్లా తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడుగా కీలక పదవులలో పనిచేశారు.ఆ పార్టీకి చిరమన శ్రీనివాసులురెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నెల్లూరు రూరల్ మండలంలోని పెనుబర్తి గ్రామంలో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు ప్రారంభోత్సవాలు చేసేందుకు విచ్చేసిన రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరిన చిరమన శ్రీనివాసులురెడ్డికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సీనియర్ నాయకులు సిరమన శ్రీనివాసులురెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో జరుగుతున్న సంక్షేమం అభివృద్ధికి ఆకర్షితులై, నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధిలో పాల్గొనేందుకు వైసిపిలో చేరిన చిరమన శ్రీనివాసులురెడ్డిని ఆప్యాయంగా ఆహ్వానిస్తున్నానని చెప్పారు. పెనుబర్తి గ్రామానికి చెందిన పలువురు టిడిపి సీనియర్ నాయకులు వైస్సార్సీపీ కండువాలు కప్పుకున్నారు.

డ్రైయిన్ల ధ్వంసంపై ఆగ్రహం

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు : సిమెంట్ రోడ్డు నిర్మాణం పనుల్లో కాంట్రాక్టర్ అనుసరిం చిన నిర్లక్ష్యం వైఖరి వల్ల సైడ్ డ్రైన్లు ధ్వంసమయ్యాయి. దీంతో కాంట్రాక్టర్ పై సర్పంచ్ ఇంగిలేల వెంకట చైతన్య కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలం ఇస్కపాలెంలో ఆర్ అండ్ బి రోడ్డుకు గత పది రోజుల నుంచి సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. రోడ్డుకిరువైపులా ఉన్న సైడ్ డ్రైయిన్ల విషయంలో జాగ్రత్తలు తీసు కోకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేశారు. రోడ్డుకిరువైపుల ఉన్న సైడ్ డ్రైన్లు ధ్వం సమయ్యాయి. దీంతో సుమారు లక్ష రూపాయలకుపైగా పంచాయతీకి నష్టం కలి గిందని సర్పంచ్ చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు జోక్యం చేసుకొని, సైడ్ డ్రైన్లు ధ్వంసం చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, పంచాయతీకి వాటిల్లిన న ష్టాన్ని వసూలు చేయాలని సర్పంచ్ వెంకట చైతన్య కు మార్ డిమాండ్ చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పొదలకూరు : పొదలకూరు మాజీ ఉప సర్పంచ్, రాపూరు డిపో ఆర్టీసీ కండక్టర్ అట్ల హరి బాబు రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో మంగళవారం మృతిచెందారు. స్థానికుల,బంధువుల సమాచారం మేరకు నెల్లూరు లో సొంత పనులు పూర్తి చేసుకొని పొదలకూరుకు తిరుగు ప్రయాణంలో వస్తుండగా తెలుగు గంగ కాలనీ, ఓవెల్ స్కూల్ సమీపంలో స్పీడ్ బ్రేకర్ వద్ద బైక్ అదుపుతప్పిన ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో మతి చెందాడని తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.అట్ల హరి బాబు యాదవ్ మృతితో మతితో కుటుంబ సభ్యులు,గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.